

## విఘ్నాధిపత్యం

ఒకరోజు దేవతలు, మునులు పరమశివుణ్ని సేవించి, విఘ్నములకు అధిపతిగా ఒకరిని నియమించమని అడిగారు. అక్కడే ఉన్న కుమారస్వామి 'గజాననుడు మరుగుజ్జువాడు, అసమర్థుడు. కావున, ఆ ఆధిపత్యము తనకు ఇవ్వమ'ని తండ్రిని ప్రార్థించాడు. అప్పుడు శివుడు గజాననుడిని, కుమారస్వామిని పిలిచి 'మీలో ఎవరు ముందుగా ముల్లోకాల్లోని నదులన్నిటిలో స్నానం చేసి నా దగ్గరికి వస్తారో వారికి ఈ ఆధిపత్యం ఇస్తాన'ని చెప్పాడు. పరీక్షకు కుమారస్వామి సమ్మతించి తన వాహనమైన నెమలి మీద ఎక్కి వాయువేగంతో వెళ్లిపోయాడు. అక్కడే ఉన్న గజాననుడు తండ్రి దగ్గరికి వెళ్లి వినమ్రంగా నమస్కరించి 'తండ్రీ! నా అసమర్థత తెలిసి కూడా మీరు ఇలాంటి పరీక్ష పెట్టడం తగునా' అంటూ, తగిన ఉపాయం చెప్పమని ప్రార్థించాడు. అప్పుడు శివుడు కరుణతో 'వత్సా! ఒక్కసారి నారాయణ మంత్రాన్ని పఠించినవారు మూడువందల కల్పాల కాలం పుణ్యనదులలో స్నానం ఆచరించిన ఫలం పొందుతార'ని చెప్పి గజాననుడికి మంత్రం ఉపదేశించాడు. గజాననుడు కైలాసంలోనే ఉండి తండ్రి ఉపదేశించిన మంత్రాన్ని ధ్యానించాడు. నారాయణ మంత్ర ప్రభావంతో కుమారస్వామి ఏ నదిలో స్నానం ఆచరించడానికి వెళ్లినా తనకంటే ముందుగా గజాననుడు అక్కడ ఉండటాన్ని గమనించాడు. అన్ని నదుల్లో స్నానం చేసి కైలాసానికి వెళ్లిన కుమారస్వామికి అక్కడ శివుని పక్కనే గజాననుడు కనిపించాడు. అన్న గొప్పదనాన్ని గుర్తించిన కుమారస్వామి ఆయనకు నమస్కరించి 'ఈ ఆధిపత్యం



అన్నగారికే ఇవ్వమ'ని తండ్రిని కోరాడు. ఈ విధంగా 'భాద్రపద శుద్ధ చవితి' నాడు గజాననుడు విఘ్నాధిపత్యం పొందాడు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని దేవతలు, భక్తులు విఘ్నేశ్వరుడికి కుడుములు, ఉండ్రాళ్లు మొదలైనవి నైవేద్యంగా పెట్టగా.. వాటిని సంతోషంగా తిని, కొన్ని తన వాహనానికి పెట్టి, మిగతా వాటిని చేతిలో పెట్టుకుని భుక్తాయా

